www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 322 ISSUE : 322 | శనివారం, 18 ఏప్రిల్, 2026 SATURDAY, APRIL 18, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## రూ.2 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎక్సైజ్ సీఐ




- కామారెడ్డి జిల్లా బిచ్కుందలోని పలు గ్రామాల్లోని కల్లు దుకాణ యజమానుల నుంచి రూ.2 లక్షలు డిమాండ్

2 లో..




# వీగిపోయిన బిల్లు




## లోక్‌సభలో వీగిపోయిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు


- 2/3 మెజారిటీ లేక వీగిన మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లు వెనక్కి
- ఓటింగ్‌లోపాల్గొన్న 528 మంది సభ్యులు..
- అనుకూలంగా 298.. వ్యతిరేకంగా 230 ఓట్లు
- 12 ఏళ్ల తరువాత రాజ్యాంగ సవరణ బిల్లును సభ తిరస్కరించడం ఇదే తొలిసారి
- ఓటింగ్ షెడ్యూల్ సమయానికి కూడా బిల్లులో అన్ని రాష్ట్రాలకు 50 శాతం సీట్ల పెంపు అంశాన్ని చేర్చని ప్రభుత్వం
- ఆమోదిస్తామని ప్రతిపక్షాలు హామీ ఇస్తేనే బిల్లులో పెడతామని చివరి గంటలో చెప్పిన అమిత్‌షా
- మహిళను ప్రధాని చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చినా బీజేపీని నమ్మే ప్రసక్తే లేదన్న ఎస్పీ అధినేత అఖిలేశ్
- విపక్షాలు ఒప్పుకోకపోవడంతో ఒరిజినల్ బిల్లుతో ఓటింగ్
- దేశవ్యాప్త నిరసనలకు ఎన్డీయే యోచన



న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 17:

విపక్షాలే విజయం సాధించాయి. మోదీ సర్కారు ఓడిపోయింది. రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం పొందడానికి అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా.. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ కల్పించేందుకు, 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ సీట్లను పెంచేందుకు మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లు 68 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఈ బిల్లులను ఆమోదించే విషయంలో ప్రతిపక్షాలను ఒప్పించేందుకు చివరి వరకూ మోదీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్‌లో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. అందులో మూడింట రెండువంతుల మెజారిటీ రావాలంటే 352 ఓట్లు అవసరం కాగా.. బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు మాత్రమే వచ్చాయి. ప్రతిపక్షాలన్నీ సంఘటితం కావడంతో బిల్లుకు వ్యతిరేకంగా 230 ఓట్లు పడ్డాయి. దీనితో రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల బిల్లులను కూడా ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. శనివారం నాడు ఉభయ సభాధిపతుల ముగింపు వాక్యాలు, వందేమాతరంతో పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడనుంది. కేంద్రంలో 12 సంవత్సరాల మోదీ పాలనలో ఒక రాజ్యాంగ సవరణ బిల్లును సభ తిరస్కరించడం ఇదే మొదటి సారి. దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ప్రస్తుతం ఉన్న ప్రాతినిధ్యం ఏ మాత్రం తగ్గకుండా.. అన్ని రాష్ట్రాలకూ 50 శాతం మేర సీట్లను పెంచుతామంటూ గురువారం సభ సాక్షిగా ప్రకటించిన ప్రభుత్వం బిల్లులో మాత్రం ఆ విషయాన్ని పేర్కొనలేదు. 2011 జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ సీట్లను పెంచుతామనే బిల్లులో పేర్కొంది. బిల్లులపై గురువారం మొదలైన చర్చ శుక్రవారం కూడా కొనసాగింది.

బిల్లుకు వ్యతిరేకంగా డీఎంకే ఎంపీ ఎ.రాజా, అకాలీదళ్ ఎంపీ హరిసిమ్రత్ కౌర్ బాదల్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్, తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు మాట్లాడారు. ఇక బిల్లుకు అనుకూలంగా టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, బీజేపీ ఎంపీలు నిశికాంత్‌దుబే, ప్రతాప్ సారంగి, డీకే అరుణ,



వైసీపీ ఎంపీలు మిథున్ రెడ్డి, గుమ్మా తనూజా రాణి, జేడీయూ ఎంపీ లలన్ సింగ్, కేంద్ర మంత్రులు కుమార స్వామి, అనుప్రియ పాటిల్, అన్నపూర్ణాదేవి తదితరులు ప్రసంగించారు. షెడ్యూలు ప్రకారం బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సభలో ఓటింగ్ జరగాల్సి ఉండగా.. దాన్ని వాయిదా వేశారు. ఆరు గంటలకు బిల్లులపై అమిత్ షా సమాధానం ఇస్తారని, ఆయన ప్రసంగం తర్వాత ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. అమిత్ షా మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ఆమోదిస్తామంటే బిల్లును గంటలో సవరించి.. అన్ని రాష్ట్రాలకూ 50 శాతం సీట్లు అధికంగా లభిస్తాయన్న వాక్యాన్ని చేరుస్తానని అప్పుడు చెప్పారు. ''మహిళా కోటా/నారీశక్తి వందన్ అధినియమ్.. 2029లో మిగతా 2లో..

> మహిళా రిజర్వేషన్ల బిల్లుకు అనుకూలంగా ఓటేయండి. దేశ నారీశక్తి మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించకండి. మీ ఇంట్లోని అమ్మ, సోదరి, కూతురు, భార్యను దృష్టిలో ఉంచుకొని మీ అంతరాత్మ చెప్పేది విని ఓటేయండి.
>
> - లోక్‌సభ సభ్యులకు ఎక్స్‌లో మోదీ విజ్ఞప్తి

---

### మహిళా బిల్లు వైఫల్యం

## బీజేపీదే బాధ్యత

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణ



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 17:

మహిళా లోకానికి వెంటనే అందాల్సిన రిజర్వేషన్లు.. బీజేపీ కుటిల రాజకీయాల వల్లే దూరమయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలికినప్పటికీ... డీలిమిటేషన్ పేరుతో చిక్కుముళ్లు తెచ్చిపెట్టి బిల్లు విఫలమయ్యేలా చేసిందన్నారు. మహిళా సాధికారతపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని తేలిపోయిందన్నారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లతోనే మహిళా రిజర్వేషన్లను అమలుచేసి ఉంటే సమస్య వచ్చేది కాదన్నారు. దీనికి మహిళల మిగతా 2లో..



## హార్మ్యూజ్ ఓపెన్

- అన్ని నౌకలకు అనుమతి
- ప్రపంచానికి ఇది శుభవార్త
- ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో నిర్ణయం
- ఇరాన్ అధికారిక ప్రకటన

టెహ్రాన్: ప్రపంచానికి ఇది గుడ్ న్యూస్. అందరూ ఎప్పుడెప్పుడు ఓపెన్ అవుతుందా అని ఎదురుచూసిన హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ ఈ మేరకు సోషల్ మీడియాలో దీనిపై శుక్రవారం ఒక ప్రకటన చేశారు. ఇకపై హార్మూజ్ జలసంధి అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య గురువారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. పది రోజులపాటు కాల్పుల విరమణ కొనసాగనుంది. ఈ నేపథ్యంలోనే మిగతా 2లో..



### మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం

## చారిత్రాత్మకం

- ఎక్స్ వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి



న్యూఢిల్లీ/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 17:

లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు.

**చారిత్రాత్మక రోజు..**

భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోయే ఒక మరపురాని రోజని సీఎం అభివర్ణించారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంపై రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ బిల్లులను నల్ల బిల్లులుగా పేర్కొంటూ.. వీటిని ఓడించేందుకు మిగతా 2లో..

## ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనల్లో మార్పులు

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులు జారీ
- ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్‌కి, సామాన్యులకు ఎంతో ఉపయోగం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 17:

తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ మిగతా 2లో..

### ఐపీహెచ్ఎస్ ప్రమాణాలతో

## ఆస్పత్రులు

- ప్రణాళికల రూపకల్పన..
- హెచ్‌వోడీలు వారంలో ఒకరోజైనా ఫీల్డ్‌విజిట్ చేయాలి
- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 17:

రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, జిల్లా ఆస్పత్రులకు ఇండియన్ పబ్లిక్ హెల్త్ ప్రమాణాల(ఐపీహెచ్ఎస్)కు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణ వైద్య విధాన పరిషత్తు (డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్- డీసీహెచ్ఎస్) బలోపేతం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశం శుక్రవారం సచివాలయంలో దామోదర అధ్యక్షతన జరిగింది. గతంలో టీవీవీపీ పరిధిలోని 30 ఆస్పత్రులు మెడికల్ కాలేజీలకు అనుబంధ టీచింగ్ ఆస్పత్రులుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. ఈ ఆస్పత్రులకు మంజూరైన పోస్టులను, టీవీవీపీ పరిధిలోని ఇతర ఆస్పత్రులకు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేషెంట్లకు వారి నివాసాలకు సమీపంలోనే, వారి సొంత జిల్లాలోనే ట్రీట్‌మెంట్ అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని, ఇందుకు అనుగుణంగా సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను బలోపేతం చేయాల్సి ఉందన్నారు. అనుగుణంగా అన్ని ఆస్పత్రుల్లో హెచ్ఆర్, మౌలిక సదుపాయాలు, పరికరాలు, డయాగ్నస్టిక్స్, ఔషదాలు ఉండాలని, ఇందుకు ప్రణాళికలను మిగతా 2లో..



### 30 లక్షల టన్నుల బాయిల్డ్ రైస్

## సేకరించండి

- పాత బకాయిలు 1468కోట్లు విడుదల చేయండి
- పోషణ్ అభియాన్ పథకాన్ని పునఃప్రారంభించండి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్‌కు సీఎం రేవంత్, ఉత్తమ్ వినతి

2 లో..

సంపుటి: 1 సంచిక: 322 వార్త వేదిక సూర్య శనివారం, 18 ఏప్రిల్, 2026

# విగిపోయిన మహిళా బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

అమలు కావాలంటే.. నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి. 50 శాతం సీట్ల పెంపుతో.. సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 23.76 శాతం నుంచి 23.87 శాతానికి పెరుగుతుంది. ఈ బిల్లును వ్యతిరేకించడానికి కారణం 50 శాతం సీట్ల పెంపు అంశం లేకపోవడమే అయితే.. సభాకార్యకలాపాలను ఒక్క గంటసేపు నిలిపివేయండి. దీనికి అధికారిక సవరణ తీసుకొస్తా. కానీ, వారు (ప్రతిపక్షం) ఈ బిల్లును ఆమోదిస్తామని మొదట హామీ ఇవ్వాలి'' అని ఆయన పేర్కొన్నారు. కానీ, అందుకు ప్రతిపక్షాలు ససేమిరా అన్నాయి. ''దాదాపు 11 సంవత్సరాల మా అనుభవాన్ని బట్టి.. మహిళను ప్రధాని చేస్తామంటూ లిఖిత పూర్వక హామీ ఇచ్చినా సరే, భారతీయ జనతాపార్టీని మేం నమ్మే ప్రసక్తే లేదు'' అని సమాజ్ వాది పార్టీ ఎంపి అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు.

### బిల్లు ఓటమి అనంతరం ఎన్డీఏ ఫ్లోర్ లీడర్ల భేటీ

లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి అనంతరం ఎన్డీయేకు చెందిన ఫ్లోర్ లీడర్లు పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో భేటీ అయ్యారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు జె.పి.నడ్డా, ధర్మేంద్ర ప్రధాన్, అర్జున్ రాం మేఘ్వాల్‌లు హాజరు కాగా, మిత్రపక్షాల తరఫున కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు (తెలుగుదేశం), జయంత్ చౌధరి (ఆర్ఎల్‌పీ), రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ (జేడీ-యూ), చిరాగ్ పాసవాన్ (ఆర్ఎల్‌పీ-ఆర్‌వీ) పాల్గొన్నారు. ఇది సాధారణ సమన్వయ సమావేశమేనని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

### దేశవ్యాప్త నిరసనలకు ఎన్డీయే యోచన

న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ల బిల్లు లోక్‌సభలో వీగిపోయిన క్రమంలో ప్రతిపక్షాల చర్యను ఎండగడుతూ దేశవ్యాప్తంగా ఎన్డీయే పక్షాలు నిరసనలు చేపట్టనున్నాయి. మహిళా సాధికారతకు ఉద్దేశించిన బిల్లును ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నాయని ఆరోపిస్తూ ఈ నిరసనలు నిర్వహించనున్నాయి. మహిళా రిజర్వేషన్ల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు



లోక్‌సభలో వీగిపోయిన తర్వాత ఎన్డీయే కూటమి మంత్రులు, నేతలు భేటీ అయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, ధర్మేంద్ర ప్రధాన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, ఇతర బీజేపీ నేతలు పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో సమావేశమయ్యారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం చారిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)

కఠిన పరిస్థితు ల్లోనూ సాహసంతో నిలబడినందుకు విపక్ష కూటమిలోని మిత్రపక్షాల నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులందరినీ సీఎం రేవంత్ రెడ్డి పేరుపేరునా ప్రస్తావించారు. వీరిలో ఎం.కే. స్టాలిన్ తమిళనాడు (డిఎంకే), మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ (టిఎంసి), అఖిలేశ్ యాదవ్, ఉత్తర్ ప్రదేశ్ (సమాజ్‌వాదీ పార్టీ) శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే (మహా రాష్ట్ర), లాలు ప్రసాద్ యాదవ్ బిహార్ (ఆర్జెడి)హేమంత్ సోరెన్ జార్ఖండ్ (జెఎంఎం), అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ (ఆప్)వీరితో పాటు ఫరూఖ్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, కమ్యూనిస్ట్ పార్టీల నాయకులకు కూడా ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

### జాతీయ రాజకీయాల్లో తెలంగాణ కీలక పాత్ర..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రకటన జాతీయ రాజకీయాల్లో తెలంగాణ పోషిస్తున్న క్రియాశీలక పాత్రను స్పష్టం చేస్తోంది. ఈ బిల్లు వీగిపోవడం కేంద్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బగా విపక్షాలు భావిస్తున్నాయి. దక్షిణాది నుంచి రేవంత్ రెడ్డి జాతీయ స్థాయి మిత్రపక్షల నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమవ్వడం శుభ పరిణామమని సీఎం అభిప్రాయపడ్డారు.

### సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని అధికారిక నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా సేవలందించారని, దేశం గర్వించదగ్గ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ప్రతినిధులు ఉన్నారు.

### 30 లక్షల టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి

ప్రస్తుత యాసంగి సీజన్‌లో తెలంగాణ నుంచి 30 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యాన్ని (బాయిల్డ్ రైస్‌ను) సేకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతిపత్రం సమర్పించారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో యాసంగి సీజన్‌లో 90లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ఈ ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఈ నేపథ్యంలో యాసంగి పంటకు సంబంధించి మొత్తం 30 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం (5 శాతం నూకతో), 5 లక్షల టన్నుల ముడి బియ్యం (10శాతం నూకతో) సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాగా, 2014 - 15 వర్షాకాలం సీజన్‌లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1468కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కేంద్రమంత్రిని కోరారు. ధాన్యం సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు అమలు చేసిన పోషణ్ అభియాన్ పథకాన్ని ఇటీవల నిలిపివేశారని, దాన్ని వెంటనే పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.



# పట్టణంలో అకస్మిక తనిఖీలు

యాదగిరిగుట్ట ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య):



రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తున్నారు. అరైవ్ అలైవ్ లో భాగంగా శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు,యాదగిరిపల్లి లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు హెల్మెట్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం దేశద్రోహం

రామన్నపేట, (వార్త వేదిక సూర్య):



పార్లమెంట్ లో చట్టం చేసి రాజ్యాంగబద్ధంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పాకిస్తాన్, భారత్ విభజనతో పోల్చడం దేశద్రోహానికి పాల్పడటం లాంటిదని కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండల పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు. తేజస్వీ సూర్య పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలలని,ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ అగ్రనాయకత్వం పార్లమెంట్ సాక్షిగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి లోబడి దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పదిందని, దశాబ్దాల పోరాటం, ఎందరో అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిన అనివార్యత ఏర్పడిందని, బీజేపీ అగ్రనాయకత్వం ఉద్దేశపూర్వకంగానే తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మీద పలు సందర్భాల్లో దాడి చేస్తున్నదని అన్నారు. మిడిమిడి జ్ఞానంతో తేజస్వీ సూర్య తెలంగాణ ను అవహేళన చేస్తుంటే తెలంగాణ ప్రజల ఓట్లతో ఎన్నికైన 8 మంది బీజేపీ, ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు నోరెత్తకపోవడం దుర్మార్గం, ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటి రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి నాసర్, జిల్లా వెంకటేశం, మొహమ్మద్ బషీర్ దౌల, ఎండి అక్రమ్ మీర్జా,అస్లాం బేగ్,గొలుసుల ప్రసాద్, గొరిగ శేఖర్, బండ లింగస్వామి, ఎండి రిజ్వాన్, సహదేవ తదితరులు పాల్గొన్నారు.






# అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన బాకారం సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్



మొయినాబాద్ ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య):

గ్రామాలలో ఉన్న సమస్యలను తీర్చుకుంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి వార్డు సభ్యులలతో కలిసి అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు.గ్రామంలో ఎక్కడ సమస్యలు ఉన్న వెంటనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతాం అని ఆయన తెలిపారు.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివశంకర్,వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, బంధి అనిల్,రాయనోళ్ల ఉపేందర్ యాదవ్,కొండకల్ల రవి, మడి దినేశ్ రెడ్డి,మరియు నాయకులు పంచలింగాల రాఘవరెడ్డి, కొండకల్ల శ్రీకాంత్, బిక్షపతి గౌడ్,కొండకల్ల మహేందర్, కరోబర్ జగన్నాథ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎక్సైజ్ సీఐ

- కామారెడ్డి జిల్లా బిచ్కుందలోని పలు గ్రామాల్లోని కల్లు దుకాణ యజమానుల నుంచి రూ.2లక్షలు డిమాండ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 17:

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పలు గ్రామాల్లోని కల్లు దుకాణ యజమానుల నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటున్న బిచ్కుంద ఎక్సైజ్ సీఐ దీనా సత్యనారాయణను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మద్నూర్ మండల కేంద్రంలోని కల్లు కాంపౌండ్‌ను పాత చోటు నుంచి కొత్త స్థలానికి మార్చడానికి వ్యాపార అనుమతులు ఇవ్వడానికి ఎక్సైజ్ సీఐ దీనా సత్యనారాయణ రూ.3 లక్షల లంచం డిమాండ్ చేశారు. దీంతో ఏసీబీ అధికారులకు కల్లు సంఘాల ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. సొంతింట్లోనే తొలి విడతగా కల్లు సంఘాల ప్రతినిధుల నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటున్న సత్యనారాయణను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని ఏసీబీ కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ డీజీ చారు సిన్హా తెలిపారు. సత్యనారాయణ బ్యాగులో లెక్క చెప్పని రూ.45,760 నగదు స్వాధీనం చేసుకున్నామని, ఆయన అక్రమ సంపాదనపై దర్యాప్తు సాగుతుందన్నారు. ఎక్సైజ్ సీఐ సత్య నారాయణ తన అధికారాలను దుర్వినియోగం చేసి అనుచిత లబ్ధి పొందినట్లు స్పష్టమైందని చారుసిన్హా వెల్లడించారు. మరోవైపు, మరోవైపు, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నగర పాలక సంస్థ పాల్వంచ డివిజన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. గతేడాది జూలై 18న నిర్వహించిన అకస్మిక దాడుల్లో అప్పటి కమిషనర్ వాహన డ్రైవర్ రాజేశ్ ఆన్‌లైన్ లావాదేవీలపై 12 మంది సిబ్బంది వాంగ్మూలాలను సేకరించారు.

# ఐపీహెచ్‌ఎస్ ప్రమాణాలతో దవాఖానాలు

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాలని మంత్రి సూచించారు. టీవీవీపీ పోస్టులు, వైద్య సిబ్బందిని రీడిప్లాయ్‌మెంట్ చేసేటప్పుడు ఐపీహెచ్‌ఎస్ నిబంధనలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ రెండేళ్లలోనే ఆస్పత్రుల్లో 12,649 పోస్టులను భర్తీ చేశామని మంత్రి పేర్కొన్నారు. వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, వారంలో కనీసం ఒకరోజు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని వీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్‌కు మంత్రి సూచించారు. డ్యూటీలకు గైరా?జరయ్యే వారిపై కఠినంగా వ్యవహరించాలని కమిషనర్‌ను ఆదేశించారు.

# మహిళా బిల్లు వైఫల్యానికి బీజేపీదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ల అంశాన్ని ముడిపెట్టి వారి భుజాల మీదనుంచి దక్షిణాది రాష్ట్రాల గొంతు కోయాలని చూసిందన్నారు. దీంతో ఒక చారిత్రక అవకాశం చేజారిపోయిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో లబ్ధి కోసం మహిళలను వెన్నుపోటు పొడిచిన పార్టీగా బీజేపీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డీలిమిటేషన్ నిబంధన లేకుండా మహిళా రిజర్వేషన్ల కోసమే కొత్త బిల్లును ప్రవేశపెట్టి, రానున్న ఎన్నికల నుంచే దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని డీలిమిటేషన్‌పై విస్తృత చర్చ చేపట్టాలన్నారు. కశ్మీర్, అస్సాంలలో దేశవ్యాప్త డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా సీట్లపెంపు చేపట్టిన కేంద్రం.. తెలంగాణలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు.

# ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనల్లో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. ప్రధానంగా జీవోఎంఎస్ నంబర్ 168లోని రూల్ 3(d)(iii)కు ఈ సవరణలు వర్తిస్తాయి. విమానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# హార్ముజ్ ఓపెన్

(మొదటి పేజీ తరువాయి)

హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నంత కాలం జలసంధి తెరిచి ఉంచే అవకాశం ఉంది. ''లెబనాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమలు నేపథ్యంలో హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నాం. ఈ ఒప్పందం అమలులో ఉన్నంతకాలం హార్ముజ్‌ను అందరికీ అందుబాటులోకి తెస్తున్నాం. అన్ని రకాల వాణిజ్య నౌకల్ని అనుమతిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే అన్ని పోర్టులకు సమాచారం అందించాం. సంబంధిత రూట్ల గురించి కూడా తెలియజేశాం'' అని అరాగ్చీ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. హార్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ అంగీకరించిందని తన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఇరాన్ ఈ నిర్ణయానికి తీసుకోవడానికి లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందమే కారణం. దీనికి కూడా ట్రంప్ తనవంతు ప్రయత్నం చేశారు. అంతేకాదు.. ఇరు దేశాల అధ్యక్షుల్ని చర్చలు జరిపేందుకు ఒప్పిస్తానని ట్రంప్ అన్నారు. హార్ముజ్ జలసంధి అందుబాటులోకి వస్తే ప్రపంచంలోని అనేక దేశాల చమురు కష్టాలు తీరుతాయి. అంతేకాదు.. ఆహారం, ఎరువులు, ఔషధాలు వంటివి కూడా అందుబాటులోకి వస్తాయి. మరోవైపు ఇరాన్ చేసిన ఈ ప్రకటనతో అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి.



# ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అన్నదానం

చౌటుప్పల్ ఏప్రిల్ 16 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో బస్టాండ్ వద్ద శుక్రవారం చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములోప్రముఖ వ్యాపారవేత్త మంచి కంటి భాస్కర్ గుప్తా ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు కామిశెట్టి చంద్రశేఖర్ కిరాణా అసోసియేషన్ కోచాధికారి తడకమళ్ళ శ్రీనివాస్ దాచేపల్లి రాజు ఉర కృష్ణమూర్తి దాచేపల్లి విజయ్ నీల రమేష్ నీల సత్యనారాయణ సోమవారం వెంకటయ్య తోట యాదయ్య గజవెల్లి వెంకటయ్య వీరమల్ల సూర్యనారాయణ గజ్జల భాస్కర్ సముద్రాల సత్యనారాయణ ఈరెంటీ సీతారాములు చెరుకు అశోక్ ఉప్పల కేదార్నాథ్ గోరంటి నరసింహరాజు మురారిశెట్టి వికాస్ తాడేపల్లి సాయి

# హక్కుల పోరాటంలో అండగా నిలుద్దాం

## ఆర్టిజన్ల దీక్షకు కార్తీక్ రెడ్డి భరోసా

మైలర్ దేవ్ పల్లి,ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ) :



కష్టేఫలి.. కానీ ఆ కష్టానికి తగిన గుర్తింపు లభించ నప్పుడు తిరుగుబాటు తప్పదని రాజేంద్రనగర్ విద్యుత్ ఉద్యోగులు నిరూపిస్తున్నారు. సమాజానికి వెలుగులు పంచే విద్యుత్ ఆర్టిజన్లు, తమ జీవితాల్లో వెలుగుల కోసం చేస్తున్న పోరాటం నేడు అందరినీ ఆలోచింపజేస్తోంది. సమాన పనికి సమాన వేతనం అనేది కేవలం ఒక డిమాండ్ కాదు, అది శ్రమకు ఇచ్చే గౌరవం. రాజేంద్రనగర్, శివరాంపల్లి సబ్-స్టేషన్ల వద్ద విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్వయంగా హాజరై వారికి నైతిక బలాన్ని అందించారు. అధికారం ఉన్నా లేకపోయినా, ప్రజా పక్షాన నిలబడడమే నిజమైన నాయకత్వ లక్షణమని ఆయన ఈ సందర్భంగా చాటి చెప్పారు. ఏళ్ల తరబడి సంస్థ కోసం చెమటోడుస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం వీడాలని, వారి 6 ప్రధాన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒక వ్యవస్థ బాగుపడాలంటే ఆ వ్యవస్థను నడిపే కార్మికుడి కడుపు నిండాలని, వారి సమస్యల పరిష్కారం వరకు బీఆర్ఎస్ పార్టీ సైనికుడిలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మీరు ఒంటరి వారు కాదు.. మీ పోరాటం న్యాయమైనది. హక్కుల సాధనలో మీతో పాటు మేము కూడా అడుగులు వేస్తాం. ఉద్యోగులను ఉద్దేశించి కార్తీక్ రెడ్డి వ్యాఖ్యలు చెశారు. ఆర్టిజన్ల పోరాటానికి సంఘీభావం తెలిపారు. శ్రమ జీవుల గళం వినిపించిన ఈ ధర్నా, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## స్కూటీలు, మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన రాజేంద్రనగర్ శాసనసభ్యులు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ):



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లిలోని తన నివాసం వద్ద ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ ఫలాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు చేయూతని చ్చేలా త్రీ వీలర్ స్కూటీలను అందజేశారు. అదేవిధంగా, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు మరియు డిజిటల్ రిపోర్టింగ్ కోసం కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వాహనాలను అందజేస్తోందని, వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీలు సాంకేతికతను అందిపుచ్చుకుని మరింత పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. పేదరిక నిర్మూలన, సామాజిక భద్రతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక డిమాండ్ల పరిష్కారమే ధ్యేయంగా!



## - రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాలలో టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత.

చౌటుప్పల్ ఏప్రిల్ 16 వార్తా వేదిక సూర్య

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో మండల ఇంచార్జ్ దాసరి జానయ్య ఆధ్వర్యం లో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్ంలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉ ంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం తో చర్చలు జరిపిన సందర్భంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన 64 డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికులకు మేలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో... పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి గారు, పి.ఎస్.హెచ్. ఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ మేడి యాదయ్య, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఐ. శ్రీనివాస్, పి ఆర్ టి యు జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమత మేడం, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, డీటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు శారద, టీజీవో నాయకులు యాదయ్య గారు పృథ్వీరాజ్ గారు జుబేరుద్దీన్, నిర్మల, టి ఎన్ జి ఓ నాయకులు మధు, ఆజాం , శ్రీశైలం, పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాధవరెడ్డి, విజయమ్మ, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్, ఎస్ పరమేష్, పెన్షనర్స్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి గారు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, భార్గవి, శ్రీనివాస్ రెడ్డి,ఎ వివిధ సంఘాల సభ్యులు వెంకటేశ్వర్లు, నరేష్, నరసింహ, విశ్వనాథం, సరిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ హక్కుల సాధనకై రాజేంద్రనగర్‌లో 'మహా' నిరసన



## - భోజన విరామ సమయంలో విధులను బహిష్కరించి ఆందోళన
## - 51 శాతం పీఆర్సీ, పాత పెన్షన్ అమలు కోసం టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం మధ్యాహ్నం 1:30 నుండి 2:30 గంటల వరకు భోజన విరామ సమయంలో పద్మశాలి పురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉద్యోగులందరూ విధులను బహిష్కరించి తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న అలసత్వ వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 51 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన పీఆర్సీని వెంటనే ప్రకటించి ఉద్యోగుల ఆర్థిక భరోసాను కల్పించాలని కోరారు.

ప్రధాన డిమాండ్లు ఇవే: సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ స్కీమ్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రావాలి. పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఉద్యోగ బిల్లులను వెంటనే ఒకే విడతలో విడుదల చేయాలి. ఏళ్ల తరబడి విధుల్లో కొనసాగుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం మానవతా దృక్పథంతో రెగ్యులరైజ్ చేయాలి. సెక్రటేరియట్‌లో 12.5 శాతం కోటాను అమలు చేయాలన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో రాజేంద్రనగర్ పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు సీపీఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నాయకులు పిలుపు నిచ్చారు. 'చెయ్యి చెయ్యి కలుపుదాం -- సమస్యలను సాధించుకుందాం' అనే నినాదంతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# దశాబ్దాల నిరీక్షణకు తెర

## శాస్త్రిపురం - ఫలక్ నుమా బ్రిడ్జి ప్రారంభం
## రూ. 71 కోట్లతో నిర్మించిన ఆర్ ఓ బి ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
## పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
## మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి వెల్లడి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ) :

శాస్త్రిపురం మరియు ఫలక్ నుమా ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారమైంది. శాస్త్రిపురం – ఫలక్ నుమా రైల్వే లైన్ వద్ద రూ. 71.00 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి ను ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి వాహనాల రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత కొంతకాలంగా ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును పూర్తి చేసిందని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే



తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడం వల్ల శాస్త్రిపురం, ఫలక్ నుమాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. నిర్ణీత సమయంలోగా ఈ బ్రిడ్జిని పూర్తి చేసిన అధికారులను ఆయన అభినందించారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన మంత్రికి, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. నాయకులు బ్రిడ్జిపై వాహనాల్లో ప్రయాణించి ప్రజలకు అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాధనం వృథా.. ఆర్భాటాలకే పరిమితమా?

## ఏఐటీయూసీ నేత వనంపల్లి జైపాల్ రెడ్డి ధ్వజం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య )

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తా నుండి శాస్త్రిపురం, ఫలక్‌నుమా వెళ్లే నూతన ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ తీరుపై ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృధా చేస్తూ, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వెళ్ళిపో వడం బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిలు అత్యంత ఆర్భాటంగా రిబ్బన్ కట్ చేసి ఫ్లైఓవర్‌ను ప్రారంభిం చారని తెలిపారు. సభ కోసం పక్కనే టెంట్లు వేసి, పూల తోరణాలు, కుర్చీలు, మైక్ సెట్లతో లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి అన్ని ఏర్పాట్లు చేశారని దుయ్యబట్టారు. స్థానిక సమస్యలు, కార్మికుల ఇబ్బందులపై మంత్రికి వినతి పత్రాలు అందజేయాలని వివిధ ప్రాంతాల నుండి నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చారని ఆయన పేర్కొన్నారు. అయితే, కనీసం సభ ఏర్పాటు చేసిన ప్రాంగణానికి కూడా రాకుండా, మంత్రి మరియు ఎమ్మెల్యేలు తమ వాహనాల్లో నేరుగా వెళ్ళిపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు వినడానికి సమయం లేనప్పుడు, వేల రూపాయల ప్రజాధనంతో స్టేజీలు, టెంట్లు వేసి ఆర్భాటం చేయడం ఎందుకు?అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి ప్రజాధనం వృధా చేసే కార్యక్రమాలు పునరావృతమైతే సహించేది లేదని, భవిష్యత్తులో ఇలాంటివి పెట్టుకోవద్దని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ జెఏసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు - రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి)

సికింద్రాబాద్, ఎప్రిల్ 17(వార్త వేదిక సూర్య)



51% ఫిట్మెంట్ తో పీఆర్సీని వెంటనే ప్రకటించి, జూలై 2023 నుండి అమలు చేయాలి, పెండింగ్ బకాయిలు 13 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ ల ఉమ్మడి కార్యాచరణ కమిటీ (టీజిఈజేఏసీ) ఆధ్వర్యంలో జూన్ 2 లోపు పీఆర్సీని 51% ఫిట్మెంట్ తో ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డీఏ లను వెంటనే ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు బకాయిపడ్డ సరెండర్, జి సి ఎఫ్, డీఏ ఏరియర్, పెన్షనర్ ల గ్రాట్యుటీ, కమిటేషన్ బిల్లులను ఏక మొత్తంగా ఒకేసారి 13 వేల కోట్లును వెంటనే విడుదల చేయాలని, సి పి ఎస్ రద్దు మరియు పెండింగ్ లో ఉన్న 67 సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కీసర మరియు సెక్రటేరియట్ లో పాల్గొని నిరసన తెలియజేస్తున్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మరియు జెఏసీ జాయింట్ సెక్రటరీ రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి). ఈ కార్యక్రమాలతో ప్రభుత్వం దిగిరాకపోతే ముమ్మందు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సంచిక: 322 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ శనివారం, ఏప్రిల్ 18, 2026 ||

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## రాజేంద్రనగర్ తహసీల్దార్‌కు టీజీఈ జేపీసీ వినతిపత్రం




మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ) :
రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ తహసీల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన తెలిపి, మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహసీల్దార్ బి. రాములుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహ రించడం సరికాదని అన్నారు. ప్రధానంగా ఈ క్రింది డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. నూతన పీఆర్సీని అమలు చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించి వారిని ఆదుకోవాలి. సాధారణ బదిలీలు చేపట్టాలని, వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించని యెడల తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మదగని బాలకృష్ణ, గుంజరి బాలకృష్ణ, అనిల్, వినోద్, షాలిని, టి. శోభన్ బాబు, ఎండీ ఖాదర్, ఎన్. నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లకు జిల్లా కలెక్టర్ కీలక ఆదేశం





### ఎలాంటి కొర్రీలు లేకుండా ధాన్యం దిగుమతి తీసుకోవాలి..!

### సంబంధిత శాఖల అధికారులతో సమావేశం

### రైస్ మిల్లర్లకు జిల్లా కలెక్టర్ కీలక ఆదేశం..

నల్గొండ టౌన్ ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య)
శుక్రవారం కలెక్టర్ బి చంద్రశేఖర్ తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేకరణ కు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు రబీ ధాన్యం పెద్ద ఎత్తున వస్తున్నందున రైస్ మిల్లర్లు జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే అన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు.వివిధ కారణాలతో మిల్లుల వద్ద లారీలు అన్లోడ్ కాకుండా నిలిచిపోకూడదన్నారు.రబీ ధాన్యం సేకరణలో మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి వారికున్న పూర్తి సామర్థ్యంతో వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు అన్లోడ్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, మరో 15 రోజుల్లో మరో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున మిల్లర్లు పూర్తి సామర్థ్యంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తాలు, లారీలు తదితర కారణాలతో ఎలాంటి కొర్రీలు విధించకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి నోటిఫైడ్ లారీలను ఏర్పాటు చేయమని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను ఆదేశించారు. ఈ విషయంలో మిల్లర్లతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు పూర్తిస్థాయిలో లారీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, బ్యాంకు గ్యారెంటీ, మిల్లర్ అగ్రిమెంటు సమర్పించని మిల్లర్లు తక్షణమే ఇవ్వాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించవద్దని ఆయన తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తడవకుండా, పాడవకుండా ముందుగానే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం లోడింగ్ లో ఒకే వెరైటీని మాత్రమే లోడ్ చేసి పంపించాలని, "ఏ" గ్రేడ్ ధాన్యంతో కామన్ వెరైటీలు కలిపి పంపించకూడదని చెప్పారు. ఇప్పటివరకు ఆయా మిల్లుల వారిగా దిగుమతి చేసుకున్న ధాన్యం వివరాలపై నివేదిక ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని చెప్పారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, రబీ ధాన్యం సేకరణ పై మిల్లర్లకు పలు సూచనలు చేశారు. పౌరసరఫరాల జిల్లా అధికారులు వెంకటేశం, రామ్ పతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్ ,జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.



## తీవ్ర ఎండల నేపథ్యంలో హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలి

### నగరపాలక సంస్థ కమిషనర్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )
వేసవి కాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు నల్గొండ నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఢ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నల్గొండ కలెక్టరేట్ లో జిల్లా స్థాయి హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినదని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా వేడి తరంగాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు తక్షణ స్పందన అందించబడుతుందని పేర్కొన్నారు. టోల్ ఫ్రీ నంబర్: 18004251422, వాట్సాప్ నంబర్: 6305951279

ఈ కంట్రోల్ రూమ్ ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు అధికారులు, సానిటరీ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పై నంబర్లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో తాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందని, అవసరమైన ప్రదేశాలలో శీతల నీటి పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద తాత్కాలిక నీడ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పేదవర్గాల కోసం తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడజరిగిందని, వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,

ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కింది జాగ్రత్తలు పాటించాలని సూచించారు:

1. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదు,
2. తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, ఫలరసాలు తీసుకోవాలి
3. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి
4. తల తిరగడం, అలసట, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్యులను సంప్రదించాలి

ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా పై కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించి సేవలు పొందాలని కమిషనర్ ప్రజలను కోరారు. ప్రజలందరూ జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ప్రజలకు బిజెపి పార్టీ క్షమాపణ చెప్పాలి




### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )
పార్లమెంట్లో ఆంధ్ర తెలంగాణ విభజన ను పాకిస్తాన్ భారత్ దేశ విభజనగా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. పార్లమెంట్లో డిలిమిటేషన్ మీద చర్చ సందర్భంగా బిజెపి పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య మాట్లాడుతూ.. ఆంధ్ర తెలంగాణ విభజన పాకిస్తాన్ భారత విభజనగా విద్వేషపూర వ్యాఖ్యలు చేసి తెలంగాణపై బీజేపీ పార్టీ అక్కస్సు వెళ్లగక్కారు. బాధ్యతగల పార్లమెంట్ సభ్యులు అయ్యుండి తెలంగాణ పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన సూర్య వాక్యాలు పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలి. తెలంగాణ రాష్ట్రం అనేకమంది విద్యార్థి, నిరుద్యోగుల ప్రాణ త్యాగంతో ఏర్పాటు కావడం జరిగింది. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు వెంటనే అమలు చేయాలి. డిలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం పై ఉంది. తెలంగాణ పై కారు కూతలు కూస్తే ఊరుకునేది లేదన్నారు. వెంటనే బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, నాగయ్య, శివ, సాయి, మహేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసారం లో బేతెస్థ మందిర ప్రతిష్టవ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ - కరుణ శ్రీ ప్రారంభకులు కేసారం గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )
సూర్యాపేట రూరల్ మండల కేంద్రం కేసారం గ్రామ పరిధిలో బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 14 వ బ్రాంచ్ సంఘము నకు ముఖ్య అతిథులుగా పాస్టర్ బి.యస్.రూబెన్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ప్రార్థన చేయగా గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ.. దేవుని మందిరము ప్రారంభం చేయడం పట్ల సంతోషం గా వున్నదని, చర్చ్ ముందు వీధి లైట్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు.అనంతరం బిషప్ దుర్గం హెప్సిబా (కరుణ శ్రీ ) ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.. యేసుక్రీస్తు సేవా చేయడం గొప్ప భాగ్యమని, ఈ మందిరం 14 వ బ్రాంచ్ సంఘము అని ఈ మందిరం ద్వారా గ్రామస్తులకు దేవుని ఆశీస్సులు పొందాలని అందరు సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు ఏర్పుల క్రిస్టోఫర్,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, పాస్టర్ జయంత్ గజ్వెల్,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు జలగం జేమ్స్, రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్,బొక్క ఏలీయా రాజు తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ మహిళా డిగ్రీ కళాశాల లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )
టి . జి.ఈ.జె.ఏ.సి రాష్ట్ర కార్యవర్గం లో తీసుకున్న నిర్ణయం మేరకు జేఏసీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం, తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ లో ఉద్యోగులు ,అధ్యాపకులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ..తెలంగాణ రెండవ పిఆర్సి శివ శంకర్ కమిటీ నుంచి తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో అమలుచేయాలి. ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి. 13 వేల కోట్ల పైచిలుకు ఉన్న ఉద్యోగుల మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సి పి ఎస్ రద్దుచేసి, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేసారు.

## TGEJAC రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తెలంగాణలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఏకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపె కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ

నల్గొండ టౌన్ ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య)



నల్గొండ కొత్త / బాలికల మధ్యాహ్నం భోజన విరామ సమయంలో 01:00 గంటలకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తమకు రావాల్సిన న్యాయపరమైన 2 వ్రా=జ 51% ఫిట్మెంట్ వెంటనే అమలు చేయాలని, అలాగే 2023 నుంచి రావలసిన ఐదు ణాూ లు తక్షణమే ఇవ్వాలని ,ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును వెంటనే అమలు చేయాలని 13 వేల పైచిలుకు ఉన్న ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని మరియు ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జ్రూా ను రద్దుచేసి ూూా ను అమలు పరచాలని ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ూజు+ూూా రాష్ట్ర కార్యదర్శి జంజిరాల వెంకన్న, మరియుజు+ూూా నల్లగొండ జిల్లా అధ్యక్షులు బి. శ్రీరాములు రాథోడ్ మరియు టీఎస్జీవోస్ యూనియన్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం గిరిధర్ గార్లు, పై డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐటిఐ ఉద్యోగ ఉద్యోగిని లు పాల్గొనడం జరిగింది.

## ఇన్సెంటివ్ రికవరీ నిర్ణయానికి వ్యతిరేకంగా డీసీసీబీ ఉద్యోగుల నిరసన

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )



డి.సి.సి. బ్యాంకు ఉద్యోగులు బ్యాంకుల వ్యాపారాభివృద్ధి కోసం సమయానికి అతీతంగా అహర్నిశలు కృషి చేసినందున, ఆ శ్రమను గుర్తించి పాలకవర్గం మరియు అధికారుల ఆమోదంతో 2023-24,2024-25 సంవత్సరాలకు గాను ఇన్సెంటివ్ మంజూరు చేయబడింది. అయితే టీజీకాబ్ వారు అకారణంతో రెండు సంవత్సరాల క్రితం చెల్లించిన ఇన్సెంటివ్ లను రికవరీ చేయాలని ఇటీవల నిర్ణయించడం జరిగింది,ఇట్టి నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యోగులు భోజన విరామ సమయంలో బ్యాడ్జ్ లు ధరించి నినాదాలు చేస్తూ నిరసన తెలుపడం జరిగినది.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇన్సెంటివ్ రికవరీ చేయడం ఉద్యోగుల కృషిని, ఆత్మ గౌరవాన్ని అవమానించేదిగా ఉందని,అలాగే ఉద్యోగుల జీతాల నుండి ఇప్పటికే చెల్లించిన ఇన్‌కమ్ టాక్స్‌ను పరిగణలోకి తీసుకోకుండా తిరిగి వసూలు చేయడం వల్ల ఉద్యోగులు రెండు విధాలుగా నష్టపోతాము అని,ఇది పూర్తిగా అధికారుల మొండి వైఖరిని ప్రతిబింబించే చర్య అని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని టీసీసీబీఇఎల్ నల్లగొండ జిల్లా యూనిట్ తరఫున అధికారులను డిమాండ్ చేయటం జరిగినది.లేని యెడల ఈ నిరసనలను తీవ్రతరం చేసి సమ్మె చేస్తామని తెలుపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమములో డీజీమ్ కురువ ఎ జి ఎం లు కృష్ణలత, ఉదయ శ్రీ, వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ మెంబెర్ మల్లికార్జున్, ట్రెసరర్ రవి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.




# కార్మికులపై నిర్బంధం ఆపాలి

## వాడవాడలో ఘనంగా మేడే జరపాలి సి.ఐ.టి.యు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )

ప్రజా పోరాటాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్బంధాన్ని ఆపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్ లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ హర్యానా ఢిల్లీ పరిసర ప్రాంతాలైన నోయిడాలో సుమారు 50 వేల మంది కార్మికులు పోరాటంలో ఉంటే కార్పొరేట్ యజమాన్యాలకు బిజెపి ప్రభుత్వం పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ ఆరెస్టులు చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంతో బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్ సందర్భంగా అంగన్వాడి ఆశ గ్రామపంచాయతీ వివో ఏ లను అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేసి చలో అసెంబ్లీలో భగ్నం చేయడానికి నిర్బంధాన్ని ప్రయోగించిందని ఆరోపించారు. కనీస వేతనాల జీఓ ల సవరించడంలో, కార్మిక హక్కులు రక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీంలి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మే ఒకటి సందర్భంగా అన్ని యూనియన్లు వాడవాడలా జండాలను ఆవిష్కరించి ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు కోడ్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు మే 1 నుండి మే 19 పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాట సభలు, సమావేశాలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులలో చైతన్యం నింపడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు మేడే కార్యక్రమాలు నిర్వహించడానికి ఈనెల 20 నుండి 26 వరకు అన్ని యూనియన్ మండల నియోజకవర్గ సాయి మేడే సన్న హాక సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా సీనియర్ ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయన్న, లకపాక రాజు, జిల్లా సహాయ కార్యదర్శిలు నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య ,పెంజర్ల సైదులు, అవుట రవీందర్, షేక్ బషీర్, డి రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, వంటపాక వెంకటేశ్వర్లు మహేశ్వరి, సైదమ్మ ,జానకి, అనురాధ, పోలె సత్యనారాయణ, జేరిపోతుల ధనంజయ్, వరికుప్పల ముత్యాలు, పున్న అంజయ్య, నరసింహా, రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )



నకిరేకల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గాజుల సుకన్య – శ్రీనివాస్ మనుమడి మొదటి జన్మదిన వేడుకలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం – పుష్పక్క పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# మిర్యాలగూడలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహణ





## ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం - ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

నల్గొండ టౌన్ ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య)

గోల్డెన్ అవర్ లో సహాయపడిన వారికి రహవీర్ పథకం ద్వారా నగదు బహుమతులతో ప్రోత్సాహం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు రోడ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది మృతి చెందగా, వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించని వారేనని తెలిపారు. అవగాహన కార్యక్రమాల అనంతరం హెల్మెట్ లేనివారిపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గత ఏడాది మిర్యాలగూడ డివిజన్‌లో 93 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. అలాగే ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే తక్షణమే 100 లేదా 108 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను 'గోల్డెన్ అవర్' అని పిలుస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్యసేవలు అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం ద్వారా మొదటిసారి రూ.25,000, రెండోసారి రూ.50,000, మూడోసారి రూ.1 లక్ష వరకు పరిహారం అందిస్తారని తెలిపారు. ఇటీవల జిల్లాలో వెంకన్నకు రూ.25 వేల పరిహారం అందిన విషయాన్ని కూడా వెల్లడించారు. రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీసులతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతున్నందున ట్రాఫిక్ సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు సహాయం అందించడంలో పోలీస్ కేసులు అవుతాయని భయపడుతున్న ప్రజలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని సూచించారు. మిర్యాలగూడ పట్టణంలోని హైవేల వెంట ఉన్న మద్యం దుకాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. హెల్మెట్ లేనివారికి జరిమానాలు విధించడం కంటే, హెల్మెట్ కొనుక్కొని వస్తేనే వాహనం ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి ఇవ్వవలసిన ప్రథమ చికిత్స (ఖీఱతీర ాఱం) విధానాలను ప్రదర్శన ద్వారా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రోడ్డు భద్రతా నిబంధనలు పాటించే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషన్, టూ టౌన్ సీఐ సోమనరసయ్య, రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, ఆర్టీవో, ఆర్టీసీ డీఎం, వైద్యాధికారులు, డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# కరెంట్ వాళ్ళ కష్టాలు తీర్చండి



## ఆర్టిసన్ కార్మికుల పదవ రోజు సమ్మె ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులు గా సమ్మె చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మె ను ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నల్లగొండ విద్యుత్ కార్యాలయం ముందు జరిగిన సమ్మె లో దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. గత పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె ను నివారించక పోవడం విచారకరమని అన్నారు. ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని ఆర్టిజెన్స్ ను కన్వర్షన్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం టీవీ ఏఈ జెఏసి పదవ రోజు సమ్మెలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే రాష్ట్రంలో అంధకారం ఏర్పడే పరిస్థితి వస్తుందని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఒకే సంస్థలు ఒకే రూల్స్ ఉండాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ ఏఈ జెఏసి జిల్లా చైర్మన్ జిట్టబోయిన లింగస్వామి జిల్లా నాయకులు గుండ లింగారెడ్డి ,పెరిక శేఖర్, వేణుగోపాల్ రెడ్డి పెరమళ్ళ మురళి,అద్దంకి వెంకన్న ,లతీఫ్, విజయ్, ఉమాదేవి నాగమణి రమ్య, సతీష్ ,ప్రవీణ్ రమేష్ నరసింహ, ఐయాజ్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

## కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్

దేవరకొండ ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య):-




కొండపల్లి మండల పరిధిలోని కొందలపాడు స్టేజి వద్ద శుక్రవారం రోజున తేదీ 17.04.2026 రోజున కొండమల్లేపల్లి ఎస్ఐ తన సిబ్బందితో యుక్తంగా కోల్ ముంతల్ పహాడ్ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచున్న సమయంలో ఒక టవేరా ఞా 12 జూ 2982 గలది అనుమానాస్పదంగా కనబడగా దానిని చెక్ చేయగా అందులో 8 క్వింటాళ్లు గల18 రేషన్ బస్తాలు ఉన్నాయి. నేనవత్ గోపాల్ తండ్రి బి చ్చా గ్రామం పల్లి చెల్క తండా మండలం కడ్తల్ మరియు జర్పుల కుమార్ తండ్రి జానీ, వయసు 23 సంవత్సరములు గ్రామం పల్లి చెల్క తండా కడ్తల్ మండలం అనువారు ఇద్దరూ దేవరకొండ కొండ మల్లేపల్లి మండలాల్లోని చుట్టుపక్కల గ్రామాల నుండి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి రేషన్ బియ్యం తక్కువ ధరకు కొని ఇట్టి వాహనంలో లోడ్ చేసుకొని చారకొండలో అమ్మడానికి వెళుతున్నామని చెప్పి తన నేరం అంగీకరించగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది ఎస్సై అజ్మీర్ రమేష్ తెలిపారు

# తేజస్వి సూర్య బొమ్మ దహనం



## తెలంగాణ పై విషం చిమ్ముతున్న బీజేపీ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )

నిన్న పార్లమెంట్లో కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటు ను పాకిస్తాన్ విభజనతో పోల్చాడాని నిరసిస్తూ, నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేశారు. నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ వద్ద కాంగ్రెస్ నేతలు నల్ల రిబ్బన్లతో నిరసన చేపట్టి అనంతరం తేజస్వి సూర్య దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ.. ఆనాడు యు. పి.ఏ చైర్మన్ సోనియా గాంధీ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని 60 సంవత్సరాల కలను సాకారం చేసి ప్రజాసామ్య పై గౌరవం పెంచిన దేవత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నష్టం పోయిన ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన మానవత వాది అని ఆయన కొనియాడారు.నేడు బీజేపీ తెలంగాణ పై విషం చిమ్ముతుందని అనేక మంది బలిదానాలు,పోరాటాలు, త్యాగాలను అవహేళన చేస్తున్న బిజెపి తెలంగాణలో భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్ విభజనపై సీఎం రేవంత్ రెడ్డి లేవనెత్తిన వాటిపై సమాధానాలు చెప్పలేక మోడీ, అమిత్ షా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ భారతదేశం పై బిజెపి చూపిస్తున్న సవతి తల్లి ప్రేమపై రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని అన్నారు. మహిళా బిల్లు ముసుగులో బిజెపి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ చర్చను పక్కదోవ పట్టిస్తుందన్నారు. తెలంగాణ గడ్డ పై పుట్టిన బీజేపీ నేతలు నోరు మొదపటం లేదని వారు తెలంగాణ ద్రోహులన్నారు. తెలంగాణలో బిజెపి గద్దెలు కూలుతాయని హెచ్చరించారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మోదీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎండి ముంతాజ్ అలీ,పేరిక వెంకటేశ్వర్లు,జిల్లాపల్లి పరమేశ్,నోముల జనా ర్ధన్, కోమటిరెడ్డి అంజి రెడ్డి,చింతమల్ల వెంకటయ్య,వేముల గోపీనాథ్,పగుళ్ళ రాజు, చర్లపల్లి గౌతమ్,మేకల సాగర్ రెడ్డి,అంబల హరీష్,పల్లా రవి తేజ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా నమోదు చేసే సిస్టంను కేంద్ర ప్రభుత్వం వెనుకకు తీసుకోవాలి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

## కంబాలపల్లి ఆనంద్ డిమాండ్

దేవరకొండ ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ):-

ఎన్ .ఎం .ఎం .ఎస్ యాప్ ద్వారా నమోదు చేసే సిస్టమును కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొండ మల్లేపల్లి మండలం కొలుముంతలపాడు గ్రామంలో పని దేశ ప్రదేశంలో కూలీల సమస్యలను తెలుసుకొని కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ రెండు పూటల రెండు సార్లు కూలీల ఫోటోలను మేటి తన స్మార్ట్ ఫోన్ ద్వారా మాస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాంక్ ఖాతాలో వేస్తామనటం చట్ట వ్యతిరేకమైన చర్యని పేర్కొన్నారు స్మార్ట్ ఫోన్ లేని మెట్ల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు సిగ్నల్ లేని ప్రాంతం మరియు ఏజెన్సీ వెనుకబడిన ప్రాంతాలలో ఆదివాసి గిరిజనుల దళితులను ఉపాధి హామీ పని దూరం చేసే కుట్రని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వెనక దాగి ఉందని వారు పేర్కొన్నారు ఉపాధి హామీ చట్టంలో అమలవుతున్న సమ్మర్ అలవెన్స్ రద్దుచేసిందని ఇతర మౌలిక వసతులు టెంటు పారా గడ్డపారలు మెడికల్ కిట్టు నీటి వసతులు లేకుండా చేసిందని వారు అన్నారు ఉపాధి హామీ

సమస్యల పైన రెండు పూటల ఫొటోస్ ఎన్.ఎం .ఎం .ఎస్ యాప్ సిస్టం రద్దు చేయాలని 200 రోజులు పని కల్పించాలని రోజుకూలి 800 రూపాయలు ఇవ్వాలని మెట్ల వ్యవస్థను తీసుకొచ్చి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21"22 తేదీలలో మండల ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు



ఈ ధర్నాకు ఉపాధి కూలీలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ మెట్లు యాదయ్య బాల నారాయణ విజయశాంతి సత్యనారాయణ పార్వతమ్మ బ్రహ్మయ్య లింగమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## జాటోత్ భాను నాయక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ):-

చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంత పూరి తండా కు చెందిన జాటొత్ నవీన్ నాయక్ తండ్రి జాటొత్ భాను నాయక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్,హరి నాయక్,ఇస్లావత్ గోవర్ధన్, కిరణ్ నాయక్, శ్రీను నాయక్,మోతిరాం,నినోద్, జాటోత్ కిషన్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## చలో జగిత్యాల

దేవరకొండ ఏప్రిల్ 17 ( వార్తా వేదిక సూర్య ):-



–జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్రకు శ్రీకారం. దేవరకొండ మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్

–లక్షలాదిగా తరలివెళదాం

ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం.

–బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ పిటిషన్లపై తీర్పు వాయిదా

### మిలియన్ మార్చ్ కేసులను కొట్టేయాలన్న వ్యాజ్యాలపై హైకోర్టులో ముగిసిన వాదనలు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్ కార్యక్రమం సందర్భంగా తమపై నమోదైన కేసులను కొట్టేయాలంటూ మాజీ సీఎం కే చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రులు, కే తారకరామారావు, హరీశ్‌రావు వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును వాయిదా వేస్తున్నట్టు శుక్రవారం జస్టిస్ కే సుజన ప్రకటించారు.తెలంగాణ సమాచారం

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై మిలియన్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తమపై నమోదైన కేసులను కొట్టేయాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన వ్యాజ్యాల తరఫున న్యాయవాది టీవీ రమణరావు వాదనలు వినిపించారు. ప్రభుత్వం పక్షాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు ప్రతివాదన చేశారు. +వశీస్త్రతీఖుజూప్త్రఅఎ =వటవతీవఅఎవ

## జాతీయ రహదారుల భూసేకరణకూ ఆర్ఆర్ ప్యాకేజీ

### తేల్చి చెప్పిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య):

జాతీయ రహదారుల నిర్మాణం కోసం చేపట్టే భూసేకరణలో బాధితులకు చట్టం ప్రకారం పునరావాస, పునర్నిర్మాణ పథకం (ఆర్ఆర్ ప్యాకేజీ) అమలు చేయాల్సిందేనని హైకోర్టు తేల్చిచెప్పింది. కరీంనగర్‌వరంగల్ మధ్య 563వ జాతీయ రహదారి కోసం చేపట్టిన భూసేకరణ వల్ల నష్టపోయే నిర్వాసితులు ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

ఆదరఖాస్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కరీంనగర్–వరంగల్ మధ్య ఎన్‌హెచ్ 563 కోసం చేపట్టిన భూసేకరణలో ఆర్ఆర్ ప్యాకేజీ అమలు చేయలేదంటూ హనుమకొండ జిల్లా ఎలకుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన సాబీర్ సహా 12 మంది 2023లో పిటిషన్లు వేశారు. వీటిని సింగిల్ జడ్జి కొట్టేశారు. సెక్షన్ 3జీ(5) కింద పిటిషనర్లు అధికారుల నుంచి పరిషారం కోరవచ్చునని తేల్చారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి



కసిరెడ్డి శ్రావణి (సర్పంచ్) జి .భీమనపల్లి

దేవరకొండ ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ):-

బి గుడిపల్లి మండల పరిధిలోని జి భీమనపల్లి గ్రామంలో శుక్రవారం నాడు అవగాహన కల్పించే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తన వంతు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు ప్రత్యేకంగా హెల్మెట్ ధరించాలి సీటు బెల్టు వినియోగించుకోవాలి వేగ పరిమితం పాటించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిపిఓ ఆఫీసర్ జినుకల మధు అరైవ్,అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని గ్రామములో నిర్వహించారు.బి రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా, ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని సూచించారు.బి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలన్నారు.బి అతివేగంగా మద్యం సేవించి,మొబైల్ ఉపయోగించి వాహనాలు నడపవద్దని పేర్కొనారు కార్యక్రమములో గుడిపల్లి మండల పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి శంకర్ ,గ్రామ ప్రజలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు

## మల్టీ వర్కర్స్ ను దళితుడైనందుకు వేధిస్తున్న సర్పంచ్ కుమారుడు

దేవరకొండ ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ):-

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని చందంపేట మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మల్టీ పర్పస్ వర్కర్ నీ ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ అయినటువంటి మాధవరం మదనమ్మ ఆమె కుమారుడైన శంకర్రావు అనే వ్యక్తి తల్లి సర్పంచ్ అయితే కొడుకే పెత్తనం చేస్తూ మల్టీ వర్కర్స్ అయినటువంటి దళితున్ని ప్రతిరోజు వేధింపులకు గురి చేయడం జరుగుతున్నది . ఆ గ్రామానికి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ నల్ల దేవరాజు శుక్రవారం రోజున నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగినది ఆ గ్రామంలో తల్లి సర్పంచ్ అయితే ఆమె కుమారుడైన శంకర్రావు పెత్తనం చేయడం జరుగుతున్నది మొత్తం పెత్తనం తనయుడు తీసుకొని నన్ను ప్రతిరోజు వేధింపులకు గురి చేస్తున్నాడు ఫిర్యాదుదారుడు తెలిపారు నా డ్యూటీ నేను సక్రంగా చేస్తున్నప్పటికీ నాకు రావలసినటువంటి ఆరు నెలల జీవితం ఇవ్వకుండా ఆయన ఇష్టారాజ్యంగా పెత్తనం చేస్తూ నన్ను వేధింపులకు గురి చేస్తున్నాడు నేను పని వినడం లేదని నాకు నోటీసులు పంపిస్తున్నాడు మా యొక్క డ్యూటీ రిజిస్టర్ గ్రామపంచాయతీలో పెట్టకుండా వారింట్లోనూ దాచుకొని నేను సంతకాలు పెట్టకుండా చేస్తున్నాడు నన్ను వేధింపుల గురి చేస్తున్నటువంటి శంకర్రావు పై చట్టపరమైన చర్యలు తీసుకొని అధికారులు నాకు న్యాయం చేయగలరని కోరుకుంటున్నాను



## భానుడి భగభగ!

### పది రోజులుగా 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు

### రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో అత్యధిక ఉష్ణోగత్ర నమోదు

### గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు

### ఉష్ణతాపానికి తట్టుకోలేక అల్లాడుతున్న జనం

### తొమ్మిది దాటితే బయటకు వెళ్లాలంటేనే జంకు

### సాయంత్రం వరకూ ఉక్కపోత

నీలగిరి, ఏప్రిల్ 17: జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో నిప్పుల కొలిమిలా మారుతోంది. జిల్లా ప్రజలు ఉష్ణ తాపానికి తట్టుకోలేక అల్లాడుతున్నారు. పది రోజులుగా అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలోని అడవిదేవులపల్లిలో 43.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 40 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉదయం తొమ్మిది గంటల నుంచే జనం బయటకు రావాలంటే జంకుతున్నారు. రాత్రి పదైనా ఇండ్లు చల్లబడటం లేదు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండ్లల్లో ఉన్నా ఉక్కపోతను తట్టుకోలేపోతున్నారు. ఈ ఎండలు మే చివరి వరకు తీవ్రమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈసారి వానలు సరిగా లేకపోవడం కూడా ఉష్ణోగ్రత పెరుగుదలకు కారణమైంది.

నిప్పుల కుంపటిగా జిల్లా..

ఉష్ణోగ్రతలు రోజురోజుకూ తీవ్ర స్థాయిలో పెరిగిపోతున్నాయి. భానుడు ఆరు రోజుల నుంచి తన ప్రతాపం చూపుతూన్నాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో నల్లగొండ నిప్పుల కుంపటిగా మారింది. ఈ వేసవిలో మొదటిసారి గరిష్ట ఉష్ణోగ్రత 40.0 డిగ్రీలకు చేరింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఉదయం 8.30 నుంచే వేడి గాలులు వీస్తున్నాయి. పది గంటల నుంచే రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం అయిదు గంటల వరకూ వేడిగాలులు తగ్గడం లేదు.

తప్పని పరిస్థితుల్లోనే జనం బయటకు వస్తున్నారు. చిరు వ్యాపారులు రోడ్ల మీద అమ్ముకోలేని పరిస్థితి. ఎండలతో వ్యాపారం మందగించింది. కేవలం జ్యూస్ బండ్లు, కొబ్బరి బొండాలు, చల్లని పానీయాలకే గిరాకీ పెరిగింది. మరోపక్క విద్యుత్ కోతతో జనం ఉబ్బరింతకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్చి చివరి వారం నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే జిల్లాలో వడదెబ్బ మృతుల సంఖ్య గత సంవత్సరం కంటే పెరిగే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలతో పాటు వేడి గాలులు వీస్తుండటంతో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఉదయం తొమ్మిది దాటితే..

సాధారణంగా ఫిబ్రవరి నుంచి మే వరకు ఎండాకాలం ఉన్నప్పటికీ ఏప్రిల్ చివరిలో లేదా మేలో ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈసారి వర్షాభావ పరిస్థితుల కారణంగా నెల రోజుల ముందే ఎండల తీవ్రత మొదలైంది. పది రోజులుగా ఎండ ప్రభావం కారణంగా జనం బయటకు వెళ్లలేకపోతున్నారు. విద్యా సంస్థలు మధ్యాహ్నం వరకు ఉంటుండగా, పిల్లలు ఇంటికొచ్చే సమయంలో చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. వారం రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలతోపాటు కనిష్ట ఉష్ణోగ్రతల్లో ఎలాంటి మార్పులు లేకుండా నమోదు అవుతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 40 నుంచి 43 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 25 నుంచి 27 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి. ఇప్పటి వరకు వడగాల్పుల ప్రారంభం కాకపోయినప్పటికీ ఎండలకు తోడు ఉక్కపోత ప్రారంభమైంది.

# ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




టి.జి. ఈ. జేఏసీ జిల్లా చైర్మెన్ నాగిళ్ల మురళి

కన్వీనర్ బి యాదయ్య

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య )

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టి.జి. ఈ. జేఏసీ జిల్లా చైర్మెన్ నాగిళ్ల మురళి, కన్వీనర్ బి యాదయ్య, స్టేట్ సెక్రటరీ సుంకరి భిక్షం గౌడ్, జాయింట్ సెక్రటరీ అంజిరెడ్డి లు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, టీజీ జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 4 ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈనాటికి ఉద్యోగ విరమణ చేసిన 206 ఉద్యోగ ఉపాధ్యాయుల్లో తమ బెనిఫిట్స్ అందక మరణించారని ఇది ఉద్యోగులకు ఎంతో మనోవేదన కలుగజేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని పి.ఆర్.సి కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లో పొడిగించొద్దన్నారు.

ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయని తెలిపారు. ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే ఏక మొత్తంగా విడుదల చేయాలన్నారు.రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం ను పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీఎన్జీవో జె. శేఖర్ రెడ్డి, యాకుబ్ నాయక్, కాలం నారాయణరెడ్డి, నర్రా శేఖర్ రెడ్డి, చేపూరి నరసింహ చారి, నిమ్మనగోటి జనార్ధన్, మేకల జాన్ రెడ్డి, యడ్ల సైదులు, తరాల పరమేష్, ఎస్ ఆంజనేయులు, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, సిహెచ్ లింగయ్య, కే మనోజ్ ప్రదీప్, ఏ లక్ష్మయ్య, వంగూరు విజయ కృష్ణ, బి సైదులు నాయక్, బి రవి నాయక్, డి ఐ రాజు, రణదీవే తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్



యాదగిరిగుట్ట ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య ) : పదవ వార్డ్ ప్రశాంత్ నగర్ లో ప్రజలు లో వోల్టేజ్ కరెంటు సమస్యతో ఇబ్బంది పడటం గమనించిన మున్సిపల్ చైర్ పర్సన్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారి ( ఏ ఈ ) సురేందర్ నాయుడు మరియు విద్యుత్, మున్సిపల్ సిబ్బంది తో వార్డ్ కు వెళ్లి పరిశీలించి, వెంటనే అదనపు ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయడం జరిగింది. వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, విద్యుత్ సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు



యాదగిరిగుట్ట ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య) : రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను, న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గౌరవ యాదగిరిగుట్ట తహసీల్దారు కి తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడు తూ పిఆర్సిని జూన్ రెండవ తేదీ నాటికి ప్రకటించాలని, రిటైర్డ్ ఉద్యోగస్తుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని మరియు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానంను ప్రోత్సహించాలని,పెండింగ్ డిఏ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సైదారావు, యాదగిరి, రాజు దయాకర్ రెడ్డి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సు జయప్రదం చేయండి



రామన్నపేట ,ఏప్రిల్ 17 ,(వార్తా వేదిక సూర్య): మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ మాట్లాడుతూ రేపు హైదరాబాదు తార్నాకలోనీ మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లోజరగబోయే తెలంగాణ ఉద్యమకారుల సదస్సు ను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జరుగు సదస్సుకు భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు తరలి రావాలని కోరారు. మీకు నిక్కాసైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా 250 గజాల స్థలం ఉద్యమకారులకు పెన్షన్లు మరియు ప్రభుత్వ పథకాలలో 20% కేటాయించాలని ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులవి గొంతెమ్మ కోరికలు కావని అన్నారు మరియుఉచిత హెల్త్, బస్సు కార్డులు ఇవ్వాలని జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చే తరహా ఇక్కడ తెలంగాణ ఉద్యమకారులకు సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రెబ్బాస్ రాములు, గడ్డం యాదగిరి, పెండం రవి, శ్రీ రామోజీ నరసింహ చారి, కురుమ శంకరయ్య అల్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ జె యు అధ్యక్షుడిగా సొల్లేటి గోవర్ధన చారి నియామకం





( యాదాద్రి భువనగిరి బ్యూరో ), ఏప్రిల్ 17 వార్తా వేదిక సూర్య: తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీజేఖ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా సొల్లేటి గోవర్ధన చారినీ నియమించినట్లు టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా కొత్త ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా దిడ్డికాడి రాము, సంగిశెట్టి స్వామి దాస్, కోశాధికారిగా గుర్రం నరసింహ లను నియమించినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు సొల్లేటి గోవర్ధన చారి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని, జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడుతూ టీఎస్ జేయు యూనియన్ను జిల్లాలో బలోపేతం చేస్తానన్నారు.తనను అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారాగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ లకు కృతజ్ఞతలు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గా సొల్లేటి గోవర్ధన చారి నియామకం కావడం పై పలువురు జర్నలిస్టులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు..

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 17 ,(వార్తా వేదిక సూర్య) : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ ఉ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా హత్నూర మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు





పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు ,మండలంలోని అన్ని సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

మోత్కూరు, ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య): ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఉద్యోగ ప్రయోజనాలు చెల్లించడంలో ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ శుక్రవారం తెలంగాణ జాయింట్ యాక్షన్ రాష్ట కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఉద్యోగ సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ, పెన్షనర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లింపులు, హెల్త్ కార్డుల జారీ రిటైరైన ఉద్యోగులకు చెల్లించవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని,ఉద్యోగులకు రావాల్సిన 5 డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పెన్షనర్ల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బద్దం యాదిరెడ్డి, ఆకవరం



వల్లభాయ్ పి.ఆర్.టి.యు మాసపత్రిక సబ్ ఎడిటర్ ధర్మారపు వెంకటయ్య, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వెంకటాచారి, వివిధ సంఘాల నాయకులు దర్శనం వెంకన్న, పసునూరి సుధాకర్, దేవినేని అరవిందరాయుడు, అవిశెట్టి అవిలిమల్లు,వారాల యాదగిరి, యమగాని బుగ్గయ్య, కలిమెల నర్సయ్య,మనోహర చారి,బత్తిని రామకృష్ణ



,గంధం శ్రీనివాస్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన. ఉద్యోగుల న్యాయపరమైన సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు మధ్యాహ్నం సమయంలో ఆ కార్యాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, పైళ్లఎంపీఓ జనార్దన్ రెడ్డి,సూపరిండెంట్ దయాకర్ జూనియర్ అసిస్టెంట్ జయమ్మ, టైపిస్ట్ సమీ,కార్యాలయ సభార్డినేట్స్ శంకర్, చంద్రమౌళి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మోత్కూరు, ఏప్రిల్ 17 ( వార్తా వేదిక సూర్య ) : బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ విగ్రహ కమిటీ నూతన అధ్యక్షులు బుషిపాక రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముశిపట్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నూతన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ నూతన కమిటీని



రమేష్ ప్రకటించారు. అధ్యక్షులుగా బుషిపాక రమేష్, ఉపాధ్యక్షులు బుషిపాక నరేష్, పాందు కార్యదర్శిగా బుషిపాక నాగరాజు, సహాయ కార్యదర్శిగా బుషిపాక శ్రీకాంత్. నవీన్ కోశాధికారిగా తొంట నరేష్, బుషిపాక నాగరాజు గౌరవ సలహాదారులు బుషిపాక శ్రీను, కుమార్, బిక్షం, ఉపేందర్, పరుశరాములు, కార్యవర్గ సభ్యులుగా బుషిపాక నవీన్, ప్రవీణ్, పరశురాములు, మత్స్య గిరి, మహేష్ లను ఎన్నికైనట్లు రమేష్ తెలిపారు.

## మాజీమంత్రి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన డిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

యాదగిరిగుట్ట ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య ) : తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మాజీ మంత్రి చిన్నారెడ్డిని ప్రజాభవన్లో కలిసి మే నెల రెండవ తేదీన త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో జరగబోయే శాంతి పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, డిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు లత ,



సామ ప్రశాంతి, లక్ష్మి , శకుంతల తదితరులు ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ శాంతి పురస్కారాలకు డాక్టర్ చిన్నారెడ్డి గారిని ఆహ్వానించడం డి ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అభినందనీయులని, ఇంత మంచి కార్యక్రమానికి అందరూ వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సినీ ప్రొడ్యూసర్ సామ శ్రీధర్, మీసేవ నిర్వాహకుడు గ్రంథం వెంకట నాయుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త టైగర్ శకుంతల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో తెలంగాణ ఉద్యోగుల నిరవధిక నిరసన

- ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం.
- ఉద్యోగ సంఘాల నాయకులు హెచ్చరిక

(యాదాద్రి భువనగిరి బ్యూరో), ఏప్రిల్ 17 వార్తా వేదిక సూర్య: తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక ఉ పెంక్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (ఎ+జుజీూజ) రాష్ట్రకార్యవర్గం పిలుపు మేరకు తేది: 17.04.2026న జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు ఉద్యోగులు భోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహ అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా జె.ఏ.సి. చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డిగారు హాజరైనారు. ఇట్టి ధర్మాను ఉద్దేశించి



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 2023 నుండి రావలసిన రెండవ పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలని, మరియు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ మొత్తమును ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే రాష్ట్రంలో పెన్షన్ బెనిఫిట్స్ అందక "80" మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆవేదన వ్యక్తం చేసారు. సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల యొక్క పెండింగ్లో ఉన్న ఉద్యోగుల 13వేల కోట్ల బిల్లులు మరియు పెండింగ్ లో ఉన్న "5 డి.ఏ."లను కూడా వెంటనే విడుదల చేయాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిన విధంగా ఉద్యోగులకు ఇచ్చిన అన్ని రకాల డిమాండ్స్ ను అమలు పరిచి ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసినారు. ఇట్టి కార్యక్రమములో జె.ఏ.సి. సెక్రటరీ జనరల్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు భగత్ మాట్లాడు తూ ఉద్యోగులకు హామీ ఇచ్చిన హెల్త్ కార్డుకు వెంటనే మంజూరి చేయాలని అలాగే కొత్తపెన్షన్ విధానమును(జుూ) రద్దుచేస్తూ పాత పెన్షన్ విధానమును (ూూ) ను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఇట్టి కార్యక్రమములో జె.ఏ.సి. డిప్యూటీ సెక్రటరీ జనరల్ అమరెందర్ రెడ్డి (గాఖ) , కోచైర్మన్ యాదయ్య (ఖఖీ), యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు, జె.ఏ.సి. కో చైర్మన్ జగన్మోహన్ ప్రసాద్ , కార్యదర్శి శ్రీనివాస్ , యాదాద్రి భువనగిరి జిల్లా ఎచ్+హూం కోశాధికారి శ్రీకాంత్ , ట్రెస అధ్యక్షులు కృష్ణగారు, డి.టి.యఫ్. లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, వెటర్నరీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్, హస్టర్ వెల్ఫర్ సంఘం అధ్యక్షులు శైలజ , పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు శశికాంత్ ,ఉద్యోగులు,తదితరులుపాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య
సంపుటి : 1 సంచిక : 322
యాదాద్రి భువనగిరి శనివారం, ఏప్రిల్ 18, 2026

# స్వామివారిని దర్శించుకున్న అడిషనల్ డీజీపీ సుధీర్ బాబు



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం తెలంగాణ అడిషనల్ డీజీపీ కమిషనర్ ఫ్యూచర్ సిటీ ఐపీఎస్ సుధీర్ బాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు కు ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం

గర్భగుడిలో స్వయంభు నారసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం చేయగా సూపరిండెంట్ రాజన్ బాబు స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట యాదాద్రి భువనగిరి ఎస్పీ అక్షాంశు యాదవ్,తదితరులు ఉన్నారు.

# విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా



**(యాదాద్రి భువనగిరి బ్యూరో), ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఇంజినీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితి, వినియోగదారులకు ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనులు, కొత్త కనెక్షన్లు, లైన్ల అప్‌గ్రేడేషన్ వంటి అంశాలపై ఎమ్మెల్యే గారు సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను సమయానికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు అధికారులను కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేజు చిస్తి, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

# అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి



**మోత్కూరు, ఏప్రిల్ 17 ( వార్తా వేదిక సూర్య ):** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పరిశ్రమలు, ఎలక్ట్రికల్ దుకాణాలలో అగ్ని ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలను జరగకుండా ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అగ్నిమాపక కేంద్రం అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్ ఫైటర్ జి వెంకటేశ్వర్లు సిబ్బంది డి నరేష్, బి అమరేందర్ రెడ్డి, బి రవీందర్ నాయక్,కె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ రహదారిని పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

- **ఈనెల16న "వార్త వేదిక సూర్య" లో ప్రచురించిన "ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోరా" వార్తకు స్పందించిన అధికారులు**

**మోత్కూరు, ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్ రహదారి స్థితిగతులపై ఈనెల 16న మాదం పొంచి ఉన్న పట్టించుకోరా " వార్త " వార్త వేదిక సూర్య" లో ప్రచురితమైంది. ఈ కథనానికి ఉన్న శుక్రవారం మినీ ట్యాంక్ బండ్ రహదారిని సూర్యాపేట ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ పి.ఎన్. భూషణ్ రావు సిబ్బందితో కలిసి పరిశీలించారు.








ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కురిసిన వర్షాలకు ఈ రోడ్డు కుంగిన మాట వాస్తవమేనని, ఈరోడ్డు పనుల మరమత్తులకై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను పంపించామని నిధులు,విడుదల కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ఏడాది వర్షాకాలం రాకముందే ఈ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తిరుమలగిరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, తిరుమలగిరి ఏఈఈ ఎన్ .చంద్రశేఖర్, మోత్కూరు ఏఈ పి అఖిల్ తదితరులు ఉన్నారు.

# గోల్డెన్ అవర్ లో స్పందిస్తే ప్రాణాలు కాపాడువచ్చు



**మోత్కూరు, ఏప్రిల్ 17 ( వార్త వేదిక సూర్య )** రోడ్డు ప్రమాదాలు, గుండె సంబంధిత ఇతర ఎమర్జెన్సీ ప్రమాదాలు జరిగిన తొలి గంట (గోల్డెన్ అవర్ ) కీలకమని మోత్కూరు సిఐ సి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026 లో భాగంగా ఆటో డ్రైవర్లకు, వివిధ గ్రామాల సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన వెంటనే 108, 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ లో ఏలా వ్యవహరించాలో సవిరంగా తెలిపారు. ప్రమాదాలు సంభవించడం వెంటనే 108 కు ఫోన్ చేయాలని, ఘటన స్థలంలో ఉన్న క్షత గత్రులకు సిపిఆర్ ఇతర అంశాలపై 108 మెడికల్ టెక్నీషియన్ తొంట భాస్కర్ వివరించారు.

## మున్సిపల్ కోబిఆప్షన్ కు ఒక్క దరఖాస్తు

**మోత్కూరు, ఏప్రిల్ 17 (వార్త వేదిక సూర్య ):** ఈనెల 16 నుంచి ప్రారంభమైన మున్సిపల్ కోబిఆప్షన్ ఎంపిక ప్రక్రియలో భాగంగా శుక్రవారం నాటికి మున్సిపల్ కేంద్రానికి చెందిన మహ్మద్ ఖాజామియ ఒక్కరే కోబిఆప్షన్ కు దరఖాస్తు చేసుకున్నారని మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



# గ్రామ పెద్దలతో కలిసి బడిబాట కార్యక్రమం

**తల్లిదండ్రులలో అపూర్వ స్పందన**

**రామన్నపేట ,ఏప్రిల్ 17,( వార్తా వేదిక సూర్య) :**మండలం కక్కిరేణి ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా గత నెల 25న పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించి గ్రామస్తులకు బడి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి తిరిగి నేడు గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని గ్రామ పెద్దలతో కలిసి ప్రాథమిక ఉ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు , ఉపేందర్ జి కలిసి వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్యను ప్రభుత్వ బడిలోనే అందిస్తామని , వేలకు వేలు ఫీజులు కట్టి , తల్లిదండ్రులు మోసపోవద్దని సర్వతో ముఖాభివృద్ధితో పాఠశాలకు దాతల సహకారంతో దినదినం అభివృద్ధి చెందుతుందని ఈ సంవత్సరం పదిమందికి గురుకులాలలో సీట్లు రావడం పట్ల తల్లిదండ్రులలో ఉత్సాహం నింపిందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాలల ఉ పాధ్యాయులు రాజన్ బాబు , శ్రీనివాసరావు , జ్యోతి , కృష్ణ , గోపాల్ రెడ్డి , స్వర్ణలత , గ్రామ సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ , ఉప సర్పంచ్ నడిగోటి పాండు , ఏఎపిసి చైర్మన్ చిల్ల ప్రేమలత మురలీకృష్ణ , గ్రామ పెద్దలు పిట్ట రామ్ రెడ్డి , మదూరి సోమేశ్వరరావు , సామాజిక కార్యకర్త వేముల సైదులు , చిల్ల మధు , పిండి సైదులు , ఉ పేందర్ , రాజు తదితరులు పాల్గొన్నారు..




# కొండపైన ఎస్పీఎఫ్ సిబ్బంది విధులు హర్షనీయం

**భక్తురాలికి బంగారు ఆభరణాలు అందజేత**




**యాదగిరిగుట్ట ఏప్రిల్ 17 (వార్తా వేదిక సూర్య):** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన నారాయణపేట జిల్లాకు చెందిన కావలి మంగమ్మ దర్శనానికి వెళ్లే సమయంలో కొండపై బస్టాండ్ వద్ద తన బంగారు ఆభరణాలు పోగొట్టుకున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో వెంటనే స్పందించిన ఎస్పిఎఫ్ సిబ్బంది, సీసీ కెమెరాల సాయంతో నగలు దొరికిన వ్యక్తులను గుర్తించి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. డిప్యూటీ ఈవో నవీన్, సి.ఎస్.ఓ కె. శేషగిరి రావు, ఎస్ఐ సి.హెచ్. రవిసమక్షంలో నగలను బాధితురాలికి అందజేశారు. అతి తక్కువ సమయంలో ఫిర్యాదుతో స్పందించి నగలను అప్పగించిన అధికారుల పనితీరుపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఎఫ్ ఏఎస్ఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**